# వివాహాయ ప్రేమ నాశాయ

- మువ్వా శ్రీనివాస్

> 'ప్రేమ-పెళ్ళికి సూర్యోదయం లాంటిది
> పెళ్ళి-ప్రేమకు సూర్యాస్తమయం లాంటిది'
>
> -ఫ్రెంచ్ సామెత

''నవనీతా...నవనీతా...నవనీతా...
మల్లిక్...మల్లిక్...మల్లిక్''

జీవితంలోనే కాదు పేరులో కూడా ప్రేమబంధంతో పెనవేసుకుపోయిన 'నీతా మల్లిక్' కోర్టు జవాను గొంతులోంచి తమ పేర్లు విడిపోయి వేలంపాటలా వినబడుతుంటే గ్యాలరీ లోంచి లేచి జడ్జి ముందున్న విట్‌నెస్ బాక్స్‌లోకొచ్చి నిల్చున్నారు వేరువేరుగా.

''ఎగైన్ డైవోర్స్ కేస్!'' అనుకుంటూ తలెత్తి చూసాడు జడ్జి వాళ్ళిద్దరి వైపూ.

అంతే! నిశ్చేష్టుడై కళ్ళజోడు సరి చేసుకుని మరీ చూస్తుండిపోయాడు ఆశ్చర్యంగా!

• • •

ఆ రోజు వాళ్ళ లవ్ యానివర్సరీ. అంటే వాళ్ళు ప్రేమలో పడింది సరిగ్గా క్రితం ఏడాది అదేరోజన్న మాట.

ఆ రోజుకోసం నవనీత ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తోంది. వాళ్ళ భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయం ఆరోజే తీసుకుందామని మాటిచ్చాడు మల్లిక్.

ఇంతకీ ఏమని నిర్ణయించుకునుంటాడు మల్లిక్? పెళ్లి చేసుకుందామనంటాడా? లేక ప్రేమకు పరాకాష్ట పెళ్ళేనా అంటూ ప్రశ్నించి తీపి జ్ఞాపకంగా మన ప్రేమను గుర్తుంచుకోవడం కోసం ఇప్పట్నుంచీ ఒకరినొకరం మరచిపోదామంటాడా?

సరిగ్గా అదే ప్రశ్న వేసాడు మల్లిక్ వచ్చిన ఐదు నిముషాల తరువాత ఫస్ట్ యానివర్సరీ గ్రీటింగ్స్ కవర్ అందిస్తూ ''ప్రేమకు పరాకాష్ట పెళ్ళేనా?''

''డోంట్ బీ సిల్లీ. సీరియస్‌గా చెప్పు మల్లిక్'' గొంతు పెంచి రెట్టించి అంది నవనీత.

''సీరియస్‌గానే చెప్తున్నాను నీతూ. ప్రేమించుకున్న వాళ్లంతా పెళ్లిళ్ళు చేసుకునే స్థిరపడ్డారా? లేక పెళ్లిళ్ళు చేసుకోవడం కోసమే ప్రేమించుకుంటారా?'' చాలా ఎమోషనల్‌గా అడిగాడు మల్లిక్.

మొదటిసారిగా ఆమె అతనివైపు అదోలా చూసింది 'తనింతవరకూ ప్రేమించింది ఇలాంటి టైమ్‌పాస్ ప్రేమికుడ్నా?' అన్నట్లు.

నిజానికి ఎన్ని కలలు కంది? అతనితో పెళ్లయిపోయినట్లు, కొత్త కాపురం పెట్టినట్లు, ఓ పాప, ఓ బాబు పుట్టాక ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నట్లు, పిల్లలు పెరిగి పెద్దయి పెళ్లిళ్ళు చేసుకుని తమ షష్టిపూర్తి పూర్తి చేయుడంవరకూ నాన్‌స్టాప్‌గా కలలు కందే! మరెంతైనా ఆడపిల్లకదా మనసుతో ప్రేమించడం మాత్రమే తెల్సిన వయసులో వున్న ఆడపిల్లాయె!

''అసలు ప్రేమకు నీవిచ్చే నిర్వచనం ఏంటి నీతూ?'' అడిగాడు వున్నట్టుండి మల్లిక్.

''నిత్యసత్యాలు, లవ్‌కోట్సూ చెప్పుకునే సమయం కాదిది. సరే నా నిర్ణయం విను. నేను పెళ్లంటూ చేసుకుంటే నిన్నే చేసుకుంటాను. లేకపోతే ఇలాగే స్పిన్‌స్టర్‌గానే మిగిలిపోతాను'' అంది జలార్ద్రమైన కళ్లతో.

''నేను ముందే అనుకున్నా మిస్! ఇలాగే నీవు మిస్ అండర్‌స్టాండ్ చేసుకుంటావని. సరే వివరంగా చెబుతాను విను. మనసులు కల్సిన ఓ స్త్రీ పురుషుడు కలసి కాపురం చేయడానికి పెళ్ళే చేసుకోవాలా? అసలు పెళ్లంటే ఏమిటి? జస్ట్ ఏన్ అగ్రిమెంట్. కొందరు సాక్షుల ముందు చేసుకునే కాంట్రాక్ట్, ఒప్పందం. అదే మన హిందూ మతం దగ్గరకొచ్చేసరికి మూడుముళ్ల పసుపుతాడు, ఏడడుగుల సప్తపదీ, పాణిగ్రహణం, కొంగుముడి, కనిపించని అరుంధతీ నక్షత్రం, కనిపించిందంటూ తలాడించడం, వెరసి ఓ తంతు, ఓ వేడుక, ఓ కాలక్షేపం, ఓ రొటీన్ ఆచారం.

సో...నీతూ ఆలోచిస్తుంటే అర్థమవుతుందేమిటంటే ఏ మతంలో చూసినా పెళ్ళనేది ఓ అగ్రిమెంట్ కాదంటావా ఓ ఫార్మాలిటీ. అగ్రిమెంట్ అనేది అవగాహన, నమ్మకంలేని వాళ్ళ విషయంలో. నాకు నీవు, నీకు నేను సంవత్సరం నుంచీ పరిచయం. ఒకరిమీద ఒకరికి నమ్మకం పుష్కలంగా వుంది. అవగాహన వుంది. ఇక ప్రత్యేకంగా అగ్రిమెంట్ కుదుర్చుకోవాల్సిన అవసరమేముంది? అలాగే ఫార్మాలిటీ పేరుతో వేలకు వేలు ఖర్చు చేసే బదులు ఆ వేలతో మనం కొత్తగా పెట్టే కాపురానికి పనికొచ్చే ఫర్నిచర్ కొనుక్కోవడం ఉత్తమం కదా!''

మల్లిక్ చాలా ఆవేశంగా చెప్పుకుపోతుంటే అలాగే శ్రోతలా వింటుండిపోయింది నవనీత. అతనిలోని గొప్పతనం అదే. ఎటువంటి వాళ్ళనైనా ఆకర్షించేట్టు మాట్లాడగల గొప్ప టాక్టీవ్. అతని మాటలకే పడిపోయిందో, అతని స్ఫురద్రూపానికీ, ప్రేమ సాన్నిహిత్యానికే పడిపోయిందో ఆమెకే తెలీదు.

అంతా ఆసాంతం విన్నాక ఒకే ఒక ప్రశ్న అడిగింది.

''కానీ అలా పెళ్లి చేసుకోకుండా కల్సి ఉండడం చట్టరీత్యా వ్యతిరేకం కదా?''

సమాధానం ముందే సిద్ధం చేసి పెట్టుకున్నట్లు వెంటనే చెప్పాడతను ''నీ ఇష్టానికి వ్యతిరేకమైతే చెప్పు. అప్పుడాలోచిద్దాం.''

''నేను ఆలోచించుకోవాలి. కొంత టైమివ్వు మల్లిక్'' అంది లేచి నిలబడుతూ ఇంటికెళ్లడానికన్నట్లు.

ఇంటికెళ్లి ముఖం కడుక్కుని సరాసరి సన్నజాజి పందిరి దగ్గరకొచ్చి కూర్చుంది.

సాయంకాలం మబ్బుల్తో వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా వుంది. పెరట్లోని ఆ సన్నజాజి పందిరంటే ఆమెకు చాలా ఇష్టం. ఆకాశంలోని అందమైన మబ్బుల్నీ, నక్షత్రాల్నీ చూస్తూ సంతోషం ఎక్కువైతే ఏకాంతంలో కూనిరాగాలు తీసుకోవచ్చు. దుఃఖం ముంచుకొస్తే తనివితీరా ఒంటరిగా ఏడ్వవచ్చు. అందుకే ఆ సన్నజాజి పందిరంటే ఆమెకు అంతిష్టం.

మల్లిక్ మాటలు గుర్తు చేసుకోసాగింది. అతను చెప్పిన మాటల్లో వాస్తవం లేకపోలేదనిపించింది ఆలోచిస్తే. ఆ మాటకొస్తే శాస్త్రోక్తంగా గంటల తరబడి జరిగే పెళ్ళిళ్ళు చేసుకున్న ఎంతమంది భార్యాభర్తలు కాళ్ళ పారాణి కూడా ఆరకముందే విడిపోవ

ట్లేదు., మెడలో పుస్తెలు తీసేసి, కాళ్ళమట్టెలు విసిరేసి పెళ్ళిపోటోలు చించేసి ఎంత వుంది.. ఎంతవుంది సంవత్సరమైనా కల్సి వుండలేక కోర్టుకు పరుగెత్తట్లేదు విడాకుల కోసం?

మల్లిక్ మాటలు అక్షరాలా నిజం అనుకుంది. పరిచయమైన గత సంవత్సరకాలంలో అతను చూపిస్తున్న అభిమానాన్ని గుర్తుచేసుకుంది. అతని కళ్లల్లో తనపట్ల ఆరాధన, అభిమానం, అతని మాటల్లో ఆత్మీయతానురాగం, అతని చేతల్లో నిజాయితీ, సాన్నిహిత్యం- ఇవన్నీ ఆమె గుర్తు చేసుకుంది.

ఎన్నో సందర్భాల్లో అతని మనసు కలైడోస్కోప్‌లో కనిపించినట్టు కనిపించి అన్ని కోణాల్లోనూ అతి మనోహరంగా, అత్యంత ఆకర్షణీయంగా కనిపించింది.


నిజానికి అతని నిర్ణయం విన్నాక ముందు మనసు మాన్పడింది. ఆలోచిస్తే అతని వాదనలో నమ్మకం ఏర్పడింది. బహుశా ఆ నమ్మకం ఆమె అతన్ని ప్రేమిస్తున్న నిజాయితీతనానికి ప్రతీక కాబోలు.

ఆమెకు తల్లిలేదు. తండ్రి వున్నాడు. ఉన్నా ఇంట్లో మాత్రం ఎప్పుడూ వుండడు. అతనేదో ఇజాన్ని నమ్ముతాడుట. ఆ ఇజంలో నిజం వుందో లేదో నవనీతకైతే తెలీదు. మొత్తానికి కూతురి ప్రేమ విషయం, ఆమె తీసుకున్న నిర్ణయం విని శభాష్ అని మెచ్చుకున్నాడు.

"అయితే మేం కలలుగన్న నవసమాజం అట్టే దూరంలో లేదన్నమాట" అని కూడా అన్నాడు.

నవనీత అంగీకారం విన్నాక మల్లిక్ ఆనందానికి ఆకాశమే హద్దయింది.

ఆమె తప్పకుండా అంగీకారం తెలియజేస్తుందని ముందే ఊహించాడు కూడా.



తత్ఫలితమే అతను కొత్తగా కొన్న ఓ **డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లో** కొత్త కాపురం. ఇరుగూ పొరుగూ దృష్టిలో వాళ్ళు పెళ్ళయిన భార్యాభర్తలే. 'పెళ్ళయిన భార్యాభర్తలం కాదు. ప్రేమించుకున్న భార్యాభర్తలం' అని చెబితే విని అర్థం చేసుకుని ఆదరించే స్థాయికి ఇంకా ఎదగని ఈ వ్యవస్థకు అసలు విషయం చెప్పాలని వాళ్ళకనిపించలేదు.

ఆమె మెడలో తాళి లేకపోవడంతో లైసెన్స్ బిళ్ళలేని కూలిని అది వున్న పాత కూలీలు చూసినట్లు కొందరు పళ్ళూడిపోయిన బామ్మగార్లు, తల నెరిసిపోయిన తాతగార్లు నవనీతను చూసేవారు. ఆ తరువాత మతాలు వేరేమోననే సందేహముద్రలో మునిగిపోయారు.

మహదానందంగా సాగిపోతున్న వారి జీవితంలో తానూ వుంటానంటూ కడుపులో నలుసు పుట్టుకొచ్చింది. నీతూ మల్లికల ఆల్ హ్యాపీస్ గ్రాఫ్ ఆకాశాన్నే తాకింది. అప్పటివరకూ వాళ్ళిద్దరూ ఒక ఇంటిలో కల్సుంటున్న రూమేట్స్‌లా మెదిలేవారు. అయితేనేం ఇద్దరి మధ్యా ఎంత సాన్నిహిత్యం, ఎంత సానుకూలత, ఎంత ప్రేమ, ఎంత అనురాగం, ఎంత స్నేహం, ఎంత మమేకం, ఎంత అవినాభావ సంబంధం?

ఇప్పుడు కొడుకు పుట్టాక ఇద్దరి మధ్యా అనుబంధం మరింతగా పెనవేసుకుపోయింది. వాళ్ళిద్దరూ ఆ జీవికి ప్రాణంపోసిన నిర్మాతలు, తల్లిదండ్రులు, అమ్మానాన్నలు. ఈ భావనే వాళ్లిద్దరిలో ఎంతో కొత్త వింతానుభూతికి గురి చేస్తోంది.

కాకపోతే బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడినా, భార్యాభర్తల మధ్య మూడో వ్యక్తి నిలబడినా తుపాను భీభత్సం ఖాయం.

ఆ వాయుగుండం లాంటివాడే ఈ రామగుండం కూడా. నవనీతకు మేనమామ. చనిపోయిన ఆమె తల్లికి బ్రతికున్న తమ్ముడు. వయస్సులో వున్నవాడు.

చిన్నప్పట్నించీ రామగుండం మామయ్య అంటే ఎంతో ఇష్టం నవనీతకు. ఆ చనువుతోనే అసలు విషయం చెప్పింది. అంతే! విన్నవెంటనే అతను మక్కుమీద

## భారతీయులు

''ఒరేయ్ నానీ! భారతదేశంలో ఎక్కువగా ఉత్పత్తి అయ్యేవి ఏమిటి?'' అడిగాడు టీచర్.

''భారతీయులు సార్!'' ఠక్కున చెప్పాడు నాని.

## నాతో చెప్పలేదు!

ఇద్దరు కోతలరాయుళ్ళు మాట్లాడుకుంటున్నారు.

''గాంధీగారు ఏవిషయమైనా నాతో చెప్పనిదే చేసేవారు కాదు. తెలుసా?'' చెప్పాడు మొదటివాడు.

''అలాగా! మరి ఈవిషయం నాతో గాంధీగారు ఎప్పుడూ చెప్పలేదే!'' అన్నాడు రెండవవాడు.

## పాటలు!

''ఏరా! చిన్నప్పుడు అమ్మాయిల వెంటపడి పిచ్చి, పిచ్చి కామెంట్లు చేస్తూ ఏడ్పించేవాడివి కదా! ఇప్పుడేం చేస్తున్నావ్?'' అడిగాడు రాజు.

''తెలుగు సినిమాలకు పాటలు రాస్తున్నాను.'' చెప్పాడు గోపి.

## జ్ఞాపకం!

''రాధా! నువ్వు ఇంతకు ముందు ఎవర్నైనా ప్రేమించావా?'' శోభనం గదిలోకి పాలగ్లాసుతో వచ్చిన భార్యను అడిగాడు రాజు.


''అబ్బ! పాత జ్ఞాపకాలన్నీ ఇప్పుడెందుకండీ!'' చిరాగ్గా అంది భార్య.

## బిజీ

''ఏం పిన్నిగారు! బాబాయిగారు లోపల చాలా బిజీగా వున్నట్టున్నారు?!'' అంది పక్కింటి ఆండాళ్ళమ్మ.

''అబ్బే- అదేంలేదు. కూరగాయలు తరుగుతున్నారులే!'' అందా మహా ఇల్లాలు.

- శ్రీనివాస్ వల్లాల (విఠలాపురం)




వేలేసుకున్నాడు. ఆ ముక్కుమీదకు జారుతున్న కళ్ళజోడు సరి చేసుకున్నాడు. తీరిగ్గా ఆలోచించాడు. చెవిలో ఏదో ఉపదేశం చేసాడు.

ఆ ఉపదేశానుసారమే ఆమె ఉపవాసాలు మొదలు పెట్టింది. నోటీసివ్వకుండానే నిరాహారదీక్ష చేయనారంభించింది. వెంటనే తనని పెళ్ళి చేసుకొమ్మంటూ మల్లిక్‌ని వేధించసాగింది. భర్త ఖాతరు చేయకపోయేసరికి కోర్టు ద్వారానే నోటీసిప్పించింది.

కోర్టు నోటీసు తీసుకున్న మల్లిక్ మనసు ఎంతగానో బాధగా మూలిగింది.

• • •

కోర్టు హాలు! జడ్జి ఇద్దరివైపు తేరిపార చూస్తూ కేసు తాలూకు ఫైలు చూడకుండానే యధాలాపంగా ''అయిందేదో అయింది. ఇకమీదట కల్సుంటారా?'' అని అడిగాడు.

దానికి సమాధానంగా ''వుంటాం'' అన్నారు నీతూ మల్లిక్ ముక్తకంఠంతో.

''అయితే వెళ్ళి కల్సుండండి. పోండి'' అంటూ తీర్పు చెప్పేయబోతుంటే అప్పుడు అడ్డుపడింది నవనీత ''యువరానర్! దయచేసి మా పెళ్ళి జరిపించండి. అప్పుడు కల్సుంటాం.''

ఆమె మాటలకు నిశ్చేష్టుడై ఆమె చేతిలోని పసిపిల్లాడివైపు, మల్లిక్‌వైపూ తేరిపార చూస్తూ 'ది గ్రేట్ కలియుగం' అనుకుంటూ వాళ్ళ కేసు తాలూకు ఫైల్లోకి తల దూర్చాడు.

''అయితే మీరిద్దరూ చట్టానికి వ్యతిరేకంగా కల్సున్నారు కాబట్టి మీ ఇద్దరి మధ్యా వున్నది అక్రమ సంబంధంగా, మీకు పుట్టిన సంతానాన్ని అక్రమ సంతానంగా అభివర్ణిస్తున్నాను'' అంటూ అప్పటివరకూ రాసింది చదివి పెన్నును ఓసారి పక్కకు విదిలించాడు.

మళ్ళీ తిరిగి జడ్జీయే అన్నాడు ''చూడమ్మా! వున్నట్టుండి సంవత్సరం తర్వాత ఎందుకనిపించింది నీకు పెళ్ళి చేసుకోవాలని?''

నవనీత తనకి రామగుండం మామయ్య చేసిన హితబోధ సారాంశం అప్పచెప్పింది.

వెంటనే ''యువరానర్! ఓ వస్తువును కొంటే లేక ఓ ఇంటినీ, స్థలాన్నీ, వాహనాన్ని కొంటే రిజిస్ట్రేషన్ చేయిస్తారు తప్పనిసరిగా. ఎందుకంటే వాటిని మన సొంతం చేసుకోవడం కోసం, వేరే వాళ్ళు ఎట్టి పరిస్థితుల్లో వాటిని ఆక్రమించకుండా ఉండడం కోసం. అటువంటిది ఓ మనిషిని సొంతం చేసుకోవడం కోసం, భవిష్యత్తులో మరెవరూ ఆయన్ని వలలో వేసుకుని నాకు దూరం చేయకుండా వుండడం కోసం మా బంధాన్ని రిజిస్ట్రర్ చేయించమని నేను అడగడం నేరమా?''

''అంటే! ఈ వ్యక్తిని నువ్వు డబ్బిచ్చి కొనుక్కున్నావా? అయితే చెప్పు అవి కూడా కట్నం కిందే వస్తుంది. దానికి సంబంధించిన వేడివేడిగా తాజాగా ఓ మంచి సెక్షన్ అమెండ్‌మెంటూ వచ్చాయి. కేస్ బుక్ చేసి అరెస్టు చేయించనా?'' అడిగారు జడ్జి.

''ఆ సెక్షన్లూ, అమెండ్‌మెంట్లూ మనిషిని దూరం చేసుకోవాలనుకునేవారి విషయంలో. నేను డబ్బిచ్చి కాదు మనసిచ్చి ప్రేమతో కొన్నాను ఆయన్ను. అందుకే నా భర్త నాకు మాత్రమే సొంతం కావాలని అన్నదే నా ఆశ. సంవత్సరం తరువాత ఎందుకనిపించిందన్నారు కదూ? దానికి సమాధానం పిల్లాడు పుట్టాక నాలో నాకే తెలీని భయం మొదలైంది. ఉన్నట్టుండి ఎవరైనా వలలో వేసుకుని నా భర్తను నాకు దూరం చేస్తే నా పరిస్థితేం కావాలి? నా బిడ్డ పరిస్థితేం కావాలి? సగటు స్త్రీలో వుండే అభద్రతా భావం మొదలైంది. ఆ అభద్రతా భావంతో, ఆందోళనతో, భయంతో నేను ముందు జాగ్రత్తగా కోర్టును ఆశ్రయించాను. దయచేసి మమ్మల్ని క్షమించి చట్టరీత్యా మా వివాహం జరిపించాల్సిందిగా ప్రార్థిస్తున్నాను'' అంటూ రెండు చేతులూ జోడించి ప్రార్థించింది.

దాంతో జడ్జి మనసు కరిగిపోయింది. ఫైన్ వేయాలనుకున్న వాడు కూడా ఆమె ప్రార్థనకు లొంగిపోయి పెద్ద మనసుతో శ్రద్ధ తీసుకుని దగ్గరుండి వాళ్ళ పెళ్ళి జరిపించాడు. ఆ తర్వాత రిజిస్ట్రార్ ఆఫ్ మ్యారేజెస్ ఆఫీసులో తను సాక్షి సంతకం పెట్టి వాళ్ళ వివాహ బంధాన్ని రిజిస్ట్రేషన్ కూడా చేయించాడు.

గుండెలమీద తాళిబొట్టు వేల్లాడేసరికి గుండెల్నిండా ఊపిరి తీసుకుంది నవనీత. ఆనందంతో ఆ రాత్రి ఆమెకు అసలు నిద్రే పట్టలేదు.

• • •

కేసు గుర్తొచ్చి అలాగే ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు జడ్జి. వాళ్ళను చూడగానే గుర్తుపట్టాడు. తన సర్వీసులోనే వింత కేసు. ఏదో తెలీని సానుభూతితో దగ్గరుండి మరీ వాళ్ళ వివాహం జరిపించాడు కదా సంవత్సరం క్రితం.

''చెప్పమ్మా నవనీతా! నీ సమస్యేంటి?'' అడిగాడు జడ్జి తేరుకుని.

''విడాకులు'' చెప్పింది పొడిగా నవనీత.

''విడాకులా? జీవంలేని వస్తువుల్నీ, స్థలాల్నీ, పొలాల్నీ రిజిస్ట్రేషన్ చేయించినట్టుగానే జీవంవున్న మనిషినీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నావుగా? ఆ రోజు మీచేత నాతిచరామి అంటూ పదేపదే కావాలనే

ప్రమాణం చేయించాను నీ ఆందోళన చూసి. మరి సంవత్సరంలోనే ఏమైంది? విడిపోవాయనుకునేంత గొడవలు ఏం జరిగాయి?'' అడిగాడు జడ్జి ఆవేశం మిళితమైన స్వరంతో.

''మేం విడిపోవాలనుకోడంలేదు. ప్రస్తుతం కల్సే వుంటున్నాం. ఎప్పటికీ కల్సే వుంటాం కూడా. కాక పోతే విడాకులు కావాలి అంతే'' అంది నవనీత.

జడ్జి అర్థం కానట్టు ఆశ్చర్యంగా చూసాడామెవైపు.

''అవును యువరానర్! మా వివాహ బంధాన్ని దయచేసి రద్దు చేయండి. మేము పెళ్ళయిన భార్యా భర్తల్లా కాకుండా ప్రేమించుకున్న భార్యాభర్తల్లాగానే వుండిపోతాం. దయచేసి అందుకు మమ్మల్ని క్షమించి పెద్ద మనసుతో అంగీకరించండి. బహుశా నామీద మీకు కోపం రావచ్చు. అసలు విషయం వింటే మీకే అర్థమవుతుంది. పెళ్లి పేరుతో ఈ తాళి నా మెడలో స్థానం సంపాదించాక మా ఇంటిని నా ఆస్థానంగా మలచి మరపించి మురిపించింది. ఆ స్థానానికి భార్యే మహారాణి అవుతుందంటూ లేనిపోని అధికారాలతో నన్ను అందలం ఎక్కించింది. నాకు తెలీయకుండానే నా భర్తమీద అధికారం చెలాయించడం మొదలెట్టాను. నా భర్త నా కనుసైగతో నడుచుకోవాలన్న దృక్పథంతో వ్యవహరించడం ప్రారంభించాను.

ఒకవేళ నేను మరచిపోయి ఇంతకుముందులా ప్రవర్తించబోయినా ఈ తాళే నాకు మాటిమాటికీ నా అధికారాలూ, నా హక్కులూ గుర్తు చేస్తుండేది. దాంతో నా ప్రవర్తనకు ఒక్కోసారి సహనం చచ్చిపోయి 'భరించేవాడు భర్త' కాబట్టి భర్త చెప్పినట్టు నీవే వినాలి అంటూ తగువుకు దిగేవాడు నా భర్త.

వివాహం అంటే కేవలం హక్కులకోసం పోరాటమే తప్పించి ప్రేమానురాగాలకోసం ఆరాటమే వుండనిది. అదే ఇంతకు ముందైతే ఇద్దరి మధ్యా ఎటువంటి అహం, అధికారం అన్న ప్రశ్నకూ, ప్రెస్టేజీ పాట్లకూ అవకాశమే వుండేదికాదు. అప్పుడు కలహాలు వుండేవి. అవి ప్రణయ కలహాలు మాత్రమే. కానీ ఇప్పుడు మామధ్య చోటు చేసుకుంటున్నవి ప్రళయ కలహాలు. అప్పటివరకూ ఇద్దరం పియర్స్ సబ్బు వాడేవాళ్ళం. కానీ పెళ్లి చేసుకున్న తర్వాత ఆయన మైసూర్‌శాండిల్, నేను లక్స్ ఇంటర్నేషనల్ వాడడం మొదలుపెట్టేంతగా మా మధ్య అభిప్రాయ బేధాలు చోటు చేసుకున్నాయి.

పెళ్లికి ముందు ఆయన ఆఫీసులోని లేడీ కొలీగ్ ఇంటికొస్తే ఎంతో ఫ్రెండ్లీగా, ఈజీగా తీసుకున్న నేను పెళ్లి తరువాత ఆమె ఇంటికి వస్తుంటే, వచ్చి నా భర్తతో నవ్వుతూ మాట్లాడుతుంటే ఏమాత్రం తట్టుకోలేకపోతున్నాను. నా వస్తువును నేనే వాడుకోవాలి. రిజిస్ట్రేషన్ చేయించుకున్న విలువైన వస్తువు కదా ఎంతైనా! అందుకే ఆయన ఆలస్యంగా ఇంటికొస్తుంటే ఏవేవో అనుమానాలు ఆ లేడీ కొలీగ్‌తో షికార్లు చేస్తున్నారేమో అంటూ నా అనుమానాలతో నేను రాద్ధాంతం చేస్తుంటే ప్రశ్నకు ప్రశ్న జవాబు అన్నట్లుగా 'మీ రామగుండం మేనమామతో నీవెందుకు చనువుగా మొలుగుతున్నావం'టూ తనూ అనుమానించడం మొదలెట్టాడు నా భర్త.

నాకర్థమయిందేమిటంటే పెళ్ళయిన భార్యాభర్తల మధ్య హక్కులకోసం పోరాటం, తమ ఉనికిని తాము నిలబెట్టుకునే నేపథ్యంలో ఆరాటం మాత్రమే వుంటాయి. కానీ మనసులతో మమేకమైన ప్రేమికుల మధ్య హక్కుల ప్రసక్తి, ఉనికి ప్రస్తావన ఎక్కువా తక్కువా తేడాలు, వేరువేరు భావాలకు తావే వుండదు. రెండు శరీరాలు ఒకే గుండె చప్పుడు అన్న భావన మాత్రమే వుంటుంది.

పెళ్ళి జీవితాలను యాంత్రికం చేస్తుంది. యాంత్రిక జీవితాలలో ప్రేమకు చోటు ఎలా వుంటుంది? కాగితాలమీద కలిసుంటామంటూ సంతకాలు పెట్టాక కలహాల్లేకుండా, విడిపోకుండా చివరివరకూ భార్యాభర్తలు కల్సి వుండే పక్షంలో బహుశా కరెన్సీకి లేని విలువ కాగితాలకుంటుందేమో!


ఎందరో ప్రేమికులు పెళ్ళిళ్ళు చేసుకుని విడిపోయిన ఉదాహరణలు కోకొల్లలు. బహుశా సలీం అనార్కలీ, లైలామజ్నూ, దేవదాసు పార్వతీ వీళ్లంతా పెళ్లిళ్ళు చేసుకోలేదు కాబట్టి అంత గొప్ప ప్రేమికులుగా చరిత్రకెక్కారని మనస్ఫూర్తిగా భావిస్తాన్నేను. చరిత్రలో ఎందరో గొప్ప ప్రేమికులు వున్నారుగానీ గొప్ప భర్తలు, గొప్ప భార్యలు చాలా చాలా అరుదుగానే వున్నారు.

'ఎప్పటికీ ప్రేమించాలనుకుంటే పెళ్లి చేసుకోవడం మానుకో' అని నా భర్త చెప్పిన మాటల్లోని నిజం నాకు అనుభవమైంది. 'వివాహాలు ప్రేమ నాశయ' అని ఎవరో చెప్పారంటూ చెప్పడం దేనికి? నేనే చెబుతున్నాను. పెళ్ళయిన తరువాత ప్రేమ నశిస్తుంది. అప్పుడు జన్మించేది అరమరికలు మాత్రమే.

అందుకే కోర్టువారు దయతో మమ్మల్ని మన్నించి మా వివాహాన్ని రద్దుచేసి విడాకులు మంజూరు చేయండి. కేవలం ప్రేమికుల్లానే కలసి వుంటూ ఒకప్పటి హరివిల్లునీ, నెలవంకనీ, ఇంద్రధనుస్సునీ ఇంట్లోనే సృష్టించుకుంటాం'' అంటూ చేతులు జోడించి ప్రార్థిస్తున్న నవనీతవైపు జడ్జి అలాగే చూస్తుండిపోయాడు.

బహుశా ఆ సందర్భంలో ఆయన స్థానంలో ఎవరున్నా అదే పని చేసుండేవారు కాబోలు. అందుకే జడ్జి కోర్టు వాయిదా వేశారు. ★

## 'సగటు వ్యక్తి' వ్యవహార సరళి ఇదీ!



మనుషుల రూపంలో ఎంత వైవిధ్యం వుంటుందో, వాళ్ల స్వభావంలోనూ అంత అంతరం వుంటుంది. ఏ ఇద్దరికీ ఒకే అభిరుచి వుండదు. ఏ ఇద్దరూ ఒకేలా ఆలోచించరు. ఇలా మనుషుల అలవాట్లను, వారు వ్యవహరించే తీరును మీడియా నిపుణులు పరిశీలించి, పరిశోధించిన అనంతరం ఓ నిర్ధారణకొచ్చారు. సగటు మనిషి ప్రవృత్తిని వివరించారు. సగటు వ్యక్తి రోజుకు 3.3 కప్పుల కాఫీ తాగుతాడు. 1.2 సార్లు ఆల్కహాల్ తీసుకుంటాడు. వారంలో 1.4 సార్లు ఫాస్ట్‌ఫుడ్స్ సేవిస్తాడు. ఏడాదికి 245 గుడ్లవరకూ తింటాడు. అంతేకాదు, సెక్స్ కార్యక్రమం క్లైమాక్స్‌కి చేరేందుకు 14 నిముషాలు తీసుకుంటాడు. వారానికి 1.5సార్లు ఇందులో పాల్గొంటాడు. వివాహితుడయితే 1:1.43 సార్లు భార్యను మోసగిస్తాడు. ప్రతిరోజూ 6-9 గంటలు సగటున నిద్రకు కేటాయిస్తారు. రోజుకి 1.9 సార్లు పళ్ళు తోముకుంటాడు. ఎక్కువ సందర్భాల్లో పేస్ట్ మూత బిగించడం మర్చిపోతాడని తేలింది. ఇంటర్‌నెట్‌లో తన పాత స్నేహితురాలికోసం వెతుకులాడుతూ తరచూ షేవింగ్ చేసుకోవడం మర్చిపోవడం ఇతని స్వభావమని పేర్కొన్నారు. 'మెన్స్ హెల్త్' మేగజైన్‌లో ఈ వివరాలను పొందుపరిచారు.

## ఆయన 'ఉత్తర' రాకుమారుడు

పత్రికల్లో ఉత్తరాలు రాయడం కొందరికి హాబీ. సరదాగా ఈ వ్యాపకాన్ని చేపట్టేవాళ్ళున్నారు. అయితే బొంబాయికి చెందిన యాంటొనీ పరకాల్‌కి ఇది సీరియస్ వ్యవహారం. గత 42 ఏళ్లుగా ఈయన రాసిన 4,325 ఉత్తరాలు వేర్వేరు పత్రికల్లో పబ్లిష్ అయ్యాయి. ఇది రికార్డు అని చెబుతున్నారు.

• -పల్లవి

